
## పెద్దల సబ్బాతుబడి పాఠములు

# ప్రవచించు కృపావరము

## నాల్గవ త్రిమాసం-2026



**అక్టోబరు, నవంబరు, డిశంబరు**


గ్రంథకర్తలు

**ఎలెన్ జి వైట్ వ్యవస్థ కార్యాలయ నిర్వాహక బృందము**

అనువాదం

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక

1. సృష్టికర్త మాట్లాడుచున్నాడు ........................................ సెప్టెంబరు 26 - అక్టోబరు 2

2. ఒక ప్రవక్తను పిలుచుట ........................................................... అక్టోబరు 3-9

3. పాతనిబంధన ప్రవక్తలు ........................................................ అక్టోబరు 10-16

4. నూతన నిబంధన ప్రవక్తలు ..................................................... అక్టోబరు 17-23

5. ప్రత్యక్షపరచబడుట మరియు దైవావేశము .............................. అక్టోబరు 24-30

6. ప్రవచనమునకు సంబంధించిన లేఖనములు ................. అక్టోబరు 31-నవంబరు 6

7. ఈ మాట వినుడి ........................................................................ నవంబరు 7-13

8. ప్రవచన వర్తమానములను వివరించుట .............................. నవంబరు 14-20

9. ప్రవక్తలను సంరక్షించుట ...................................................... నవంబరు 21-27

10. ప్రవచించే అధికారము మరియు సందర్భ శుద్ధి ............... నవంబరు 28-డిశంబరు 4

11. అతి ముఖ్యమైన సమయములలో ప్రవచించుట సంభవించుట ...... డిశంబరు 5-11

12. కడవరి కాల ప్రవచనములు బయలుపరచబడెను ............... డిశంబరు 12-18

13. ప్రవచన వాక్యము నుండి దీవెనలు .....................................డిశంబరు 19-25

సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | **క్లిఫర్డు ఆర్.గోల్డు స్టెయిన్** |
| సహాయ సంపాదకుడు | : | **సొరయ స్కిడవలర్** |
| సహ సంపాదకుడు | : | **షారోన్ థామస్ క్రూస్** |
| ప్రచురణకర్త | : | **లియో అలెగ్జాండర్ గ్రీవ్** |
| కళ మరియు కూర్పు | : | **లార్స్ జెస్టినన్** |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | **మిగుఎల్వాల్డినియా** |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | **డ్వేయిన్ ఎస్ మాండ్** |


పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org



సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరపున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు మేత్యు మందపల్లి** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | ............................ |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | ............................ |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | ............................ |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | ............................ |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | ............................ |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | ............................ |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | ............................ |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | ............................ |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ........................................... పాస్టరు ...................................

# ఉపోద్ఘాతం : ప్రవచించు కృపావరము

మావన శిశువులు భాషను నేర్చుకొనుటకున్న అద్భుతమైన నేర్పును గూర్చి నాడీ వ్యవస్థకు సంబంధించిన విజ్ఞాన శాస్త్రవేత్తలు ఇప్పుడిప్పుడే అర్ధము చేసుకొనగలుగుచున్నారు. తన ఆరవ మాసంలో ఉన్న శిశువు ఇంగ్లీషు పదములు లేక సుమారు 7000లకు మించి ఉన్న ఇతర భాషలలోని వాడుక పదముల యొక్క ధ్వనులను తెలుసుకొనును. ఆ వయసులో ఉన్న శిశువులకు తమ మాతృభాషతో పాటు రెండవ భాషను కూడా నేర్పించాలనుకున్నట్లయితే నేర్చుకొనగలరు. అదే వయస్సులో శిశువులకు ఒక రహస్యమైన మానసిక ద్వారము తెరవబడుతుంది. శిశువు జన్మించిన వెంటనే సుమారు 800 వేర్వేరు శబ్దాలను గ్రహించగలుగును. శిశువు తన 6నెలల వయస్సులో తెరవబడే ఒక గూఢమైన ద్వారము ద్వారా ఈ 800 శబ్దాలలో నుండి మాతృభాష ఏర్పడుటకు అవసరమైన 40 శబ్దాలను శిశువులు ప్రత్యేకముగా గుర్తించగలరు. అయితే ఇక్కడొక కిటుకున్నది. శిశువులతో మాట్లాడవలెను. దానిని నూతనముగా జన్మించిన వారికి కంఠధ్వని పాఠములు అని మీరు పిలువవచ్చును.

దేవుడు మనతో మాట్లాడాలనే ఉద్దేశములేనిచో మాటలను గుర్తించుట మరియు ఏదో ఒక భాషను నేర్చుకొనుటవంటి ఒక అద్భుతమైన సామర్థ్యముతో ఎందుకు ఆయన మనలను సృష్టించి యుంటాడు? ఈ ప్రశ్న కొంత అలంకార రూపముగా ఉండవచ్చును. ఎందువలనంటే బైబిలు ఈ విధముగా ప్రకటించుచున్నది. “పూర్వకాలమందు నానా సమయములోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను” (హెబ్రీ 1:1,2).

ఆదామవ్వలతో దేవుడు నిర్వహించిన సంభాషణకు పాపము ప్రవేశించుట ద్వారా అంతరాయము ఏర్పడినది. ఆ జంట పాపములో ప్రవేశించిన తరువాత వారంతట వారే స్వీయ నాశనమునకు గురి కాకుండునట్లు దేవుడు తన బాధ్యతలనుండి నిష్క్రమించలేరు. దేవుడు వారిని విడువలేదు. వారెక్కడ ఉన్నారో కనుగొనుటకు వెదకుతూ ఆదామా? ఎక్కడున్నావు? అని పిలచెను (ఆది 3:9) ఈ లోకమును పాపము నుండి రక్షించుటకు ఒకడు జన్మింపబోవుచున్నాడని దేవుడు ప్రవచించెను (ఆది 3:15). ఏదెనులో పాపము ప్రవేశించిన తరువాత ప్రధమముగా ప్రవచించబడిన ప్రవచనము యేసును పైకెత్తి చూపుచు, పాపులకు ఆయన ఏకైక నిరీక్షణైయున్నాడని వారి దృష్టిని ఆయనవైపు త్రిప్పెను.

ఈ త్రిమాసమంతయు “ప్రవచించు కృపావరము”ను గూర్చి మనము అధ్యయనము చేయబోవుచున్నాము. మానవ జాతి పాపము ద్వారా పతనమైపోయి దేవునితో ముఖాముఖిగా సంభాషించు స్థితిలో లేనందున మానవులకు ఆయన మార్గమును, చిత్తమును తెలియపర్చుటకు మేధాశాలియైన దేవుడు మానవులతో సంభాషించుటకు ఈ క్రొత్త విధానమును అనుసరించెను. పరిశుద్ధాత్మ అనుగ్రహించు ఈ ప్రత్యేక కృపావరమును గూర్చి చాలా ప్రాముఖ్యముగా 1కొరింధీ 12, 14; ఎఫెసి 4; రోమా 12లో పేర్కొనబడెను. ఈ ప్రవచన వరముతో పాటు మిగిలిన వరములన్నింటిని పరిశుద్ధాత్ముడే “తన చిత్తము చొప్పున ప్రతి వానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు. (1కొరింధి 12:11). అనాది కాలము నుండి ఆత్మ వరములను పొందిన వ్యక్తులు దేవుని అభిప్రాయములను దైవికమైన వర్తమానములుగా మనుష్యులకు అందించి దేవునితో మన బాంధవ్యమును తిరిగి నెలకొల్పి నూతన పరచి పతనము తరువాత ఏదెనులో దేవుడు ఏవిధముగా ఆదామవ్వలతో సంభాషించెనో అట్టి రీతిగా ప్రవచించేవారు మనతో కూడా మాట్లాడెను.

దేవుడు ప్రవక్తలను ఏవిధంగా పిలిచేవాడో మరియు మనము ఆ ప్రవక్తల యొక్క ప్రామాణికత్వమును ఏవిధంగా పరీక్షించవచ్చునో అనే విషయాలను మనము నేర్చుకొనబోవుచున్నాము. పాతనిబంధన మరియు క్రొత్త నిబంధన ప్రవక్తల మధ్య ఉన్న పోలికలు మరియు బేధాలను చూచుటయేగాక వారి జీవితాలలో దైవ శక్తిచే తెలుసుకొనిన ప్రమాణము మరియు దైవ ప్రేరితమైన మాటలు ఏవిధంగా పనిచేసెనో చూడబోవుచున్నాము. కొందరు ప్రవక్తలు మాట్లాడుటే గాక ఆ విషయాలను వ్రాసి ఉంచేవారు. దైవికమైన ఈ సంభాషణ విధానము మనము పరిశోధించి ఆ ప్రవక్తల ద్వారా వెలువడే వర్తమానములకు విధేయత చూపుచు వాటిని గైకొనుట ద్వారా కలిగే దీవెనలను గూర్చి తెలుసుకొనబోవుచున్నాము.

ఐదు ప్రాముఖ్యమైన ఉపయోగాల నిమిత్తమై దేవుడు ప్రవచించు కృపావరమును ఉపయోగించుచున్నాడు.

1. దేవుడు తనను తాను బహిరంగ పరచుకొనుటకు, పతనమైన మానవాళికి తన సత్యమును, చిత్తమును బయలుపరచుటకు.

2. ప్రాముఖ్యముగ జరగనైయున్న సంఘటనలు మరియు కార్యములను గూర్చి అవగాహన కల్పించుట మరియు ఆలోచన లిచ్చుటకు

3. క్రీస్తు దేహమైన క్రైస్తవ సంఘమును సువార్త పరిచర్య చేయుటక సంసిద్ధము చేయుటకు

4. క్రీస్తును వెంబడించే వారికి అవసరమైన ప్రోత్సాహము అందించుటకు

5. పాపులను మేల్కొలిపి వారిని పశ్చాత్తాపము చెందమని పిలుచుట మరియు కడవరి కాలములో దేవుని యొక్క శేషించిన సంఘము కనుపర్చు రెండు బేధాలలో ఒకటైన యేసును గూర్చి సాక్ష్యము ప్రవచన సారమును కలిగియుండుట (ప్రకటన 12:17; ప్రకటన 19:10)

కడవరి దినములకు కూడా దేవుడు ప్రవచించు కృపావరము ద్వారా తనను నమ్మిన బిడ్డలను క్షేమముగా గృహమునకు చేర్చుటకు ఎంతో సమర్పణలో పెట్టుబడి పెట్టెను (యోవేలు 2:28–31), చాలా మంచి కారణములతో ఎడ్వంటిస్టు సభ్యులు ఎలెన్ జి వైట్‌ను సంఘమునకు సహ వ్యవస్థాపకురాలుగాను మరియు నవీనకాలమునకు ప్రవచించు కృపావరమును ఆమె పొందుకొనియున్నట్లు నమ్ముచున్నారు.

ఈ కారణమును బట్టి లేఖనములలోని ప్రవచించు కృపావరమును గూర్చి అధ్యయనం చేయడంతో పాటు ప్రతి శుక్రవారము మనము ఎలెన్ జి వైట్‌కు వచ్చిన పిలుపు మేరకు ఆమె చేసిన ప్రవచనసార పరిచర్య యొక్క క్రియాశీల లక్షణాలను అన్వేషించబోవుచున్నాము. మనము ఒక క్రైస్తవ సంఘముగాను ఈ ఆశ్చర్యకరమైన కృపావరమును అనుగ్రహింపబడితిమి. దానిని మనము ఎంత శ్రేష్టముగా ఉపయోగించకొనగలము?

అవును. శిశువు దశ నుండి ఎవరైన మాట్లాడితే వినగలిగే స్థితికి ముడిపడియున్నాము. అట్లయితే దేవుని ప్రవక్తలు మనకు చెప్పిన విషయాలను మనము అధ్యయన దర్శినిని ఎలెన్ జి వైట్ వ్యవస్థాపకుల సువార్త పరిచర్య కార్యాలయ బృందము, సిల్వర్ స్ప్రింగ్, మేరిలాండ్ వారిచే స్థిరపరచబడినది. ప్రపంచము యావత్తు ఎలెన్ జి వైట్ పొందిన ప్రవచనసార వరము ద్వారా ఆమె చేసిన పరిచర్యను, ఆమె చేసిన రచనలను, ఇచ్చిన వర్తమానములను, పంచుకొనే పరిచర్యను ఎలెన్ జివైట్, వ్యవస్థ సెవెంతు డే ఎడ్వంటిస్టు క్రైస్తవ సంఘమునకు యేసుక్రీస్తును, ఆయన వాక్యమును పైకి ఎత్తిపట్టుకొనుట ద్వారా చేయుచున్న పరిచర్యను బలపరచుచున్నది.

❈✶❈

1వ పాఠం సెప్టెంబరు 26-అక్టోబరు 2

# సృష్టికర్త మాట్లాడుచున్నాడు

## సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 26

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : ఆది 1:27, 28; ఆది 3:1-8; లూకా 15:11-32; ఆది 3:14-24; నిర్గమ 19:16-22, యోహాను 10:27-30.**

**కంఠతవచనం : "పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను" (హెబ్రీ 1:1,2)**

డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానము దూర ప్రాంతములలో ఉన్న స్నేహితులు మరియు బంధువులు ఒకరినొకరు చూచుకొనుటకు, మాట్లాడుకొనుటకు మనలో అనేకమందిని అనుమతిస్తున్నది. అయినప్పటికి ఎవరైనా వ్యక్తిగతముగా కలిసికొనుట వలన కలిగే అనుభూతి చాలామంచిగా ఉంటుంది. మనము ఒకరినొకరము కలుసుకున్నప్పుడు వారితో కరచాలనము చేస్తాము. కొన్నిసార్లు కౌగలించుకుంటాము. ముఖాముఖిగా మాట్లాడుకుంటాము. ఈవిధముగా కొంత ప్రత్యేకత ఆ కలయికకు ఏర్పడుతుంది.

మానవులందరు వారి సృష్టికర్తతో ముఖాముఖి బాంధవ్యము కలిగియుండుటకై సృష్టింపబడిరనే సత్యమును ఈ వారం సబ్బాతుబడి పాఠము ద్వారా మనకు గుర్తు చేయబడుతుంది. పాపము చాలా కాలము క్రితమే ఈ అన్యోన్య బాంధవ్యమును నాశనము చేసినది. ఈ బాంధవ్యమును తన ప్రియమైన జనులతో తిరిగి నెలకొల్పుకొనుటకు బాంధవ్యమును నాశనము చేసినది. ఈ బాంధవ్యమును తన ప్రియమైన జనులతో తిరిగి నెలకొల్పుకొనుటకు దేవుడు మనతో మాట్లాడే మార్గములను సమకూర్చెను. మానవాళితో దైవికమైన పరస్పర చర్యలు కొనసాగుటకు గాను అత్యంత గుర్తింపు పొందిన విధానమును దేవుడు తన ప్రతినిధులైన ప్రవక్తల ద్వారా నిర్వహించెను. ప్రత్యేకముగా ఎన్నిక చేయబడిన ఆ ప్రవక్తలు దేవుని వర్తమానాలను మనకు బయలుపర్చును. ఈ వర్తమానాలు తరచుగా బైబిలులో కనిపిస్తాయి. అయితే ప్రవక్తల వర్తమానాలు బైబిలులో ముద్రింపబడాలనే నియమమేమి లేదు.

ఏ స్వరూపమునైతే మనలో ఉండకూడదని పాపము నాశనము చేసినదో దానిని, అనగా ఆయన స్వరూపమును మనలో పునస్థాపన చేయాలనునదే దేవుని యొక్క అంతిమ ప్రణాళికయైయున్నది. పాపము ద్వారా మనము పోగొట్టుకున్న దేవుని స్వరూపమును పున: స్థాపించుటయే రక్షణ ప్రణాళికయైయున్నది. దేవుడు క్రొత్త ఆకాశములు, క్రొత్త భూమిని సృష్టించినపుడు వాటియందు నీతి నివసించును (2పేతురు 3:13)

అప్పటివరకు దేవుడు మనతో మాట్లాడుతూనే ఉంటాడు. ఆవిధంగా తన ప్రవక్తలను తన పనిలో ఉపయోగించుకుంటూనే ఉంటాడు.

–అక్టోబరు 3, సబ్బాతు దినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 27**

## ఏదెనులో సంభాషించెను

ఆదికాండము 1,2 అధ్యాయాలు సృష్టి వృత్తాంతమును వివరించుచున్నవి. ఒక సుందరమైన లోకమందు దేవుడు సృష్టించి ఆయన చేసిన సృష్టి కార్యమునకు మకుటముగా ఎంచబడిన ఆదామవ్వలను ఉంచెను. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను" (ఆది 1:27) గనుక దేవుడు భూమి మీద పుట్టించిన ప్రతి ప్రాణి నుండి మానవులు వేరుగా ఉన్నారు. మానవులను దేవుడు ఏరీతిగా చేసెనో వివరించినట్లు భూమి మీద పుట్టించిన ఇతర జంతువులను గూర్చి చెప్పలేదు. అందుచేత మానవులు అన్ని విషయాలను పరిగణలోనికి తీసుకొని సమృద్ధితో జీవించవలెను. అన్ని విషయాలలో ప్రేమ అనుభవం కలిగి యుండాలి, మరియు దేవునితో సమ్మేళనమై కలిసి నడవాలి.

దేవుడు ఆదాము కొరకు హవ్వను సృజించెను అని మనము ఆది 2:18–23లో చదివితిమి. దేవుడు ఈ విధముగా పలికెను. నరుడు ఒంటరిగా ఉండుట మంచిదికాదు. (ఆది 2:18) ఆరంభము నుండి కూడా నరులు సాంఘిక జీవులుగా సృజింపబడిరి. ఒంటరితనము అనునది ప్రాణమును హరించివేయును. అయితే మానవుల మధ్య అన్యోన్యత ఉన్న యెడల అది మన భౌతిక మానసిక శ్రేయస్సుకు తోడ్పడుటయే గాక అనేక ఇతర లాభాలను చేకూర్చునని నేడు సమాజశాస్త్రవేత్తలు పేర్కొనుచున్నారు.

అందుచేతనే హవ్వ సృజింపబడిన తరువాత ఆదాము ఆమెను చూచి ఈ క్రింది విధముగా భావోద్రేకమును ప్రకటించుటలో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. "అప్పుడు ఆదాము ఇట్లనెను. "నా ఎముకలలో ఒక ఎముక నా మాంసములలో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడెను (ఆది 2:23) ఒక పురుషుడు ఒక స్త్రీ పరిశుద్ధ వివాహము ద్వారా జత పర్చబడుట కుటుంబ వ్యవస్థ విధానమును ప్రప్రథముగా దేవుడు స్థాపించి మానవులకు అనుగ్రహించుట ద్వారా, కుటుంబ వ్యవస్థలో బాంధవ్యము, సంభాషణను అనుభవపూర్వకముగా పొందుకుంటారు. ఆవిధముగా దేవుడు ఏర్పాటు చేసిన ఆదిమ కుటుంబ వ్యవస్థలోని ప్రాథమిక క్రియాశీల విధానముపై సాతానుడు దాడి చేసి నాశనము చేయపూనుకొనుటలో ఆశ్చర్యపడవలసిందేమిలేదు.

**ఆది 1:27,28; ఆది 2:15–17 మరియు ఆది 3:9 చదువుడి. ఏదెను వనములో దేవునికి మరియు మానవులకు మధ్య ఏ విధానము ద్వారా సంభాషణ జరిగేది?**

ఆదామవ్వలు దేవునితో ముఖాముఖిగా సంభాషించుట ద్వారా ఆనందించేవారు. తెలివిగల మనుష్యులుగా దేవుని కలుసుకున్న ప్రతిసారి ఆయనిచ్చే ఉపదేశము వినేవారు.

ఆ వనమునకు గృహ నిర్వాహకులుగా జ్ఞానమునందు, పనితనమునందు ఎదుగుతూ వృక్ష, జంతుజాలమును సంరక్షించేవారు. ప్రతిదినము వారికి దేవుని కలిసే సమయముండెడిది, "చల్లపూటను" (ఆది 3:8). విశ్రాంతిదినమున ఒక సమర్పణ సమయముగా దేవునికి మరియు తన బిడ్డల మధ్య సంభాషించేవారు (ఆది 2:23; నిర్గమ 20:8–11) ఆ దినమున మన ఆది తల్లిదండ్రులు దేవుని ప్రేమను సంరక్షణను ప్రత్యేక రీతిలో అనుభవించేవారు.

**ఏదెను నుండి కొన్ని వేల సంవత్సరాల తరువాత నేడు మనకు ఆవిషయాలను గూర్చి అనగా పాపము ప్రవేశించకపూర్వము ఏదెను యొక్క స్థితి ఏవిధముగా ఉండెడిదో ఊహించుకొనుట చాలా కష్టమైన విషయమే. అయినప్పటికి ఆదియందు దేవుని సృష్టి ఏవిధముగా ఉన్నదో ప్రకృతికి సంబంధించిన లోకమును గూర్చి తెలుసుకొనుటకు అది మనలను దేవుని చెంతకు నడిపించుచున్నదా?**

సోమవారం సెప్టెంబరు 28

## దేవుని నుండి దాగుకొనుట

"దేవుడు ప్రేమా స్వరూపి" (1యోహాను 4:8) గనుక మానవులను "రోబోటులు" అనబడే మరమనుషులుగా సృజించలేదు. ప్రేమ ఎన్నిక చేయబడినదానిని స్వీకరిస్తుంది. ఆదామవ్వలకు ప్రేమించాలనే సామర్థ్యము కలిగియుండాలంటే వారు స్వేచ్ఛా చిత్తముతో సృజించబడాలి. లేనియెడల వారు యదార్థమైన ప్రేమను ఇవ్వడం అసాధ్యము.

ఆవిధముగా ఆదామవ్వలకు వారి సృష్టి కర్తకు విధేయత చూపుట గాని లేక అవిధేయులుగా జీవించుటకు గాని స్వేచ్ఛ వున్నది. మంచి చెడుల తెలివినిచ్చు వృక్ష ఫలము తినకూడదని దేవుడు వారికి ఆజ్ఞాపించినపుడు ఈ స్వేచ్ఛా చిత్తము అనునది వాస్తవముగా వివరించబడినది (ఆదికాం. 2:15–17) ముందుగా వారు ఆ ఫలాలను తినవచ్చునా లేక తినకూడదా అని నిర్ణయించుకొనే స్వేచ్ఛ లేనియెడల ఆ ఫలాలను తినిన యెడల ప్రమాదమున్నదని హెచ్చరించుట ఎందుకు?

మన ఆది తల్లిదండ్రులు నిర్దోషులుగాను, పరిశుద్ధులుగాను సృష్టింపబడియున్నా, తప్పు చేయుటకు వీలులేనటువంటి చోట వారిని ఉంచలేదు. స్వేచ్ఛాయుతమైన నైతిక ప్రతినిధులుగా వారిని దేవుడు చేసెను. దయ కనికరము కలిగిన దేవుని స్వభావమును మరియు ఆయన న్యాయ విధులను సంపూర్ణ స్వేచ్ఛతో అనుసరించుటకు లేక అవిధేయతతో తిరస్కరించుటకు అవసరమైన జ్ఞానముతో దేవుడు వారిని సృజించెను. దేవునితోను పరిశుద్ధ దూతలతోను సమిష్టిగా సంభాషించి సంతోష అనుభవము పొందే స్థితిలో వారున్నారు. స్వేచ్ఛా నిర్ణయాధికారములేనపుడు దేవుని యెడల అతడు చూపించేవిధేయత స్వచ్ఛందముగా వచ్చేది కాకుండా అది బలవంతము పెట్టగా చూపించే విధేయత క్రిందకు వస్తుంది" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుటలు 48, 49.

**ఆదామవ్వలు దేవునికి అవిధేయులైన తరువాత ఎందుకు సృష్టికర్త నుండి దాగుకొనుటకు ప్రయత్నించిరి? (ఆది 3:1–8 చూడుడి) (యిర్మియా 23:24; హెబ్రీ 4:13తో పోల్చుడి).**

ఆదామవ్వల యొక్క పతనమును గూర్చిన భయంకర దృశ్యాన్ని ఆది వివరిస్తుంది? సర్పమునకు హవ్వకు మధ్య ఇతిహాసమునకు సంబంధించిన సంభాషణ తరువాత వారు ఏ ఫలమునైతే తినకూడదని హెచ్చరింపబడిరో ఆ మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తిను విధముగా శోధింపబడిరి. దేవుని ఆజ్ఞకు వ్యతిరేకముగా నడిపింపబడుటకు హవ్వను ఒప్పించుటకు సాతానుడు మాటలకున్న శక్తిని భావావేశములను మరియు ఆనందభరితమైన ప్రలోభాలను ఉపయోగించెను. అటు తరువాత హవ్వ దేవుని ఆజ్ఞకు వ్యతిరేకముగా ఆదామును ఒప్పించెను. మంచి చెడుల తెలివినిచ్చు వృక్షము "ఆహారమునకు మంచిదియు కన్నులకు ఆనందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునైయుండుట హవ్వ చూచెను" (ఆది 3:6).

"మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతల వలె ఉందురని" సాతాను చేసిన వాగ్దానము (ఆది 3:5) వ్యతిరేకించలేని విధముగా వినిపించినది.

వాస్తవానికి సాతాను యొక్క సంభాషణ తప్పులతో కూడినది. వారి అవిధేయత వలన కలిగే పరిణామములను సాతానుడు వారి నుండి దాచి పెట్టెను. వారు దేవునికి అవిధేయులైన వెంటనే వారి నేత్రాలు తెరవబడెను. వారి యొక్క దిగంబరత్వమును చూడగలిగిరి. దేవుని పోలికను వారికి అనుగ్రహించిన వస్త్రము ఇక వారి చెంతలేదు (కీర్తన 104:1,2). అందుచేతనే ఆదామవ్వలు వారి సృష్టికర్త యొద్ద నుండి దాగుకొనుటలో ఆశ్చర్యములేదు. దేవుని యొద్ద నుండి నిజముగానే దాగియుండగలమనే రీతిలో దాగుకొనిరి. పాపము మనలను దోషులుగా చేయును గనుక దాగుకొనుటకు దేవుని సన్నిధి నుండి పారిపోవాలని ఆశిస్తాము.

**నీవు పాపము చేస్తే దాగుకొను విషయంలో నీ వ్యక్తిగత అనుభవమేమి?**

**మంగళవారం** **సెప్టెంబరు 29**

## మానవ జాతిని దేవుడు వెదకుచున్నాడు

పతనమైపోయిన తన బిడ్డలను వెతికే విషయంలో దేవుడే ముందుగా ఆ పనిని ఆరంభించినట్లు ఆది 3:9,10 నుండి చూడగలము. ఆదామును పిలిచి నీవెక్కడ ఉన్నావు?అనే ప్రశ్న అలంకారకముగా ఉండవచ్చును. ఆదామవ్వలు ఏమి చేసారో వారెక్కడున్నారో దేవునికి తెలుసు. అయితే దేవునికిని మరియు మొదటి మానవ దంపతులకును మధ్య అంతవరకును జరుగుచున్న సంభాషణకు పాపము అంతరాయము కలుగజేసెను. వారి మధ్య ఉన్న బాంధవ్యము తెగిపోయినది. ఈ పరిస్థితిలో దేవుడు తక్షణమే ఆయనకును మరియు పతనమైపోయిన తన పిల్లలకు మధ్య సంభాషణలు జరుగుటకు అవసరమైన వాతావరణమును పునరుద్ధరించి, వారిని కలుసుకొని వారు ఎదుర్కొనుచున్న నిరుత్సాహ స్థితి నుండి వెలుపలకు రప్పించి, వారికి ఒక నిరీక్షణ కలుగజేయవలెనని దేవుడే ముందుగా స్పందించెను. ఉదాహరణకు హెబ్రీ పదమైన "క్వారా" అనగా పిలుచుట అని ఆది 3:9లో కనిపిస్తున్న పదము యొక్క భావము ప్రకారము తన ప్రజలతో దేవుడు తన బాంధవ్యమును తిరిగి నెలకొల్పుకోవాలనే భావమునిస్తున్నది.

**లూకా 15:11-32 చదువుడి. ఈ వాక్యాలలో పొందుపర్చబడిన ఉపమానము ఆది 3:9,10లో ఉన్న భావమును ఏరీతిగా ప్రతిబింబిస్తున్నది?**

ఆదామవ్వలను దేవుడు వెదకుట ద్వారా తన పిల్లల యెడల ఆయనకున్న షరతులు లేని ప్రేమను బయలుపర్చుచున్నది. మనలను వెదకుటలో దేవుడు ఎన్నడు విడువడు (లూకా 15 చూడుడి). మనతో తన సత్సబంధములను తిరిగి నెలకొల్పుకొనుటకు, దాగుకొనియున్న పరిస్థితులలో కూడా ఆయన ఎంత దూరము వెళ్ళుటకైనను సందేహించడు. యేసు సిలువ వేయబడకముందు ముమ్మారు పేతురు యేసును ఎరగనని బొంకినను క్రీస్తు పేతురు వైపు తిరిగి అతనిని చూచెను (లూకా 22:61) మాటలేమీ పలుకకుండానే "ఆయన పేతురుతో మాట్లాడి తప్పిదము చేయుచున్న తన స్నేహితుని తన చెంతకు చేర్చుకొనెను.

గమనించినచో ఆదామవ్వల మధ్య ఉన్న బాంధవ్యములో పాపము ప్రవేశించిన వెంటనే అకస్మాత్తుగా ఎట్టి మార్పులు సంభవించినవో ఆది 3:11-13లో చూడగలము. వ్యక్తిగతముగా వారిరువురు చేసిన పాపమును గూర్చి ఒకరినొకరు ఒప్పుకొనుటకు బదులుగా ఇతరులపై నిందలు వేయడం ప్రారంభించారు. ఆదాము హవ్వపై నిందలు వేసాడు. పరోక్షముగా ఆమెను తనకు అప్పగించిన దేవుని మీద కూడా నిందలు వేసెను. "నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నాకియ్యగా నేను తింటిననెను" (ఆది 3:12) అదే సమయములో హవ్వ తాను కనుపర్చిన అవిధేయతకు కారణము సర్పమని నిందించెను. "నీవు చేసినది ఏమిటని అడుగగా స్త్రీ - సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను" (ఆది 3:13). వారిరువురిలో ఏ ఒక్కరు పాపఫలితము అనుభవించినపుడు వారి దోషమును ఒప్పుకొనలేదు. ఈ 6వేల సంవత్సరాలు. మానవులలో ఏమైనా మార్పు వచ్చినదా!

యదార్థముగా పాపము ప్రతి మానవుని మీద తన ప్రభావము చూపించెను. ఏది న్యాయమైనదో దాని చేయవలెనని కోరిక ఉన్నా, దానికి వ్యతిరేకమైన దానినే చేయుచున్నానని అపొస్తలుడైన పౌలు మన స్థితిని గూర్చి రోమా 7:15-24లో వివరించుచున్నాడు. "ఏలయనగా నేను చేయునది నేనెరుగను. నేను చేయ నిశ్చయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను" (రోమా 7:15)పై వాక్యము వర్తించని వారెవరైనా ఉన్నారా?

పౌలు చెప్పే విషయములో చాలా లోతైన భావము కలది. అందరము పాపులమే, చేయకూడదని పనులనే చేయుచున్న వారము. ఈ వాస్తవ అనుభవము నుండి ఎవరు తప్పించుకొనగలరు "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారానే" (రోమా 7:25), మనకు విమోచన కలుగును. మన ఏకైక నిరీక్షణ ఆయనే అని పౌలు చెప్పెను. యేసు మాత్రమే పాపము కలుగజేసిన నాశనము నుండి మనల్ని రక్షించగలడు?

బుధవారం సెప్టెంబరు 30

## ఏదెను తోట నుండి వెళ్ళగొట్టబడెను

ఆదామవ్వలు చేసిన పాప ఫలితముగా వారు దేవుని నుండి వేరు చేయబడుట చాలా విధ్వంసకరమైన పరిణామము. ఏదెను తోట నుండి వెళ్ళగొట్టబడిరి. అప్పటి నుండి వారు దేవునితో ముఖాముఖిగా మాట్లాడలేకపోయిరి. ఎంతో సవాలుతో కూడిన ఈ మానవ స్థితిని యెషయా ప్రవక్త గుర్తుంచుకోదగిన రీతిలో వ్రాసెను. "మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:2).

యదార్థముగా ఆదామవ్వలు అప్పటికి దేవుని బిడ్డలే. అయితే పాప ఫలితము నుండి తప్పించుకొనలేనందున వారు ఏదెను వనమును విడువ వలసి వచ్చెను. అవిధేయత చూపిన తరువాత అన్ని విషయాలలోను మార్పు సంభవించినది. ఏదియు కూడా వారికి పూర్వమున్నట్లు లేదు.

**అనేక విధములుగా మానవ జాతిని పాపము మార్చి వేసెను (ఆది 3:14-24) అయితే ప్రత్యేకించి దేవుడు మనతో సంభాషించే విషయములో పాపము ఎటువంటి మార్పును తీసుకొని వచ్చెను? (నిర్గమ 19:16-22).**

ఇప్పుడు మనకు తెలిసినది పాపముతో కూడిన లోకమే గనుక మనము ఊహించుకోలేని రీతులలో పాపము సమూలముగా మానవ జీవితమును మార్చి వేసెను. పాపమును బట్టి భూమి శపించబడెను. మరియు అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను మొలిపించును. మానవులు వేదనను అనుభవింతురు. వారు చెమట కార్చి ఆహారమును తిందురు. చివరిగా మనుష్యులు మరణించి మన్నై పోదురు. వారు తిరిగి భూమికి చేర్చబడుదురు. పాపము గుర్తు చేసే అన్ని విషయాలలో మరణము అనునది మిక్కిలి శక్తివంతమైనది. అదే సమయములో పాపము వలన మనము దేవునితో ముఖాముఖిగా సంభాషించుకొనే భాగ్యమును కోల్పోతిమి.

పాపము కలుగజేసిన విధ్వంసమునకు ప్రతిచర్యగా ఆదామవ్వలకు ఒక పరిష్కారము వాగ్దానము చేయబడింది. మన ఆది తల్లిదండ్రులు దేవునిని చూడలేకపోయినా, నేరుగా మాట్లాడలేకపోయినా ప్రస్తుతము కొరకు, భవిష్యత్తు కొరకు ఒక నిరీక్షణతో ఏదెను వనమును వారు విడిచి వెళ్ళిరి. దేవుడే ప్రథమముగా చొరవ తీసుకొని వారిని రక్షించే ఆయన ప్రణాళికను వారికి విశదపరచెను.

ప్రథమ సువార్త వాగ్దానముగా పిలువబడిన ఆది 3:15 వారిని (మనలను) గొప్ప నిరీక్షణతో నింపెను. అంతకు పూర్వము ఎంత ఘోరము సంభవించినను దానికి పరిష్కారముగా దేవుడు తన రక్షణ ప్రణాళికను ప్రేమతో అనుగ్రహించెను. ప్రస్తుతము పాపమునకు వ్యతిరేకముగా ఉన్న శత్రుత్వమునకు మరియు భవిష్యత్తులో మానవుల రక్షణ కొరకు పరిష్కారమార్గముగా రాబోయే విమోచకుడు వాగ్దానము చేయబడెను. వాస్తవానికి ఆదామవ్వలు ఏదెను విడిచి పెట్టకముందు వారి విమోచింపబడుదురని వివరించుటకు

చిహ్నముగా చేసిన కార్యము ద్వారా దేవుడు వారికి దుస్తులు ఏర్పాటు చేసెను. వారికి భవిష్యత్తులో యేసు యొక్క మరణ పునరుత్థానముల ద్వారా దేవునితో సహవాసము, సంభాషణ పునరుద్ధరించబడును (యోహాను 14:1-3).

అది ఏదెనులో పాపము ప్రవేశించిన తరువాత చిట్టచివరకు పాప సమస్య పరిష్కరింపబడుతుందని మానవ జాతికివ్వబడిన నిరీక్షణ మరియు వాగ్దానమై యున్నది. పాపము ప్రవేశించిన వెంటనే ఒక రక్షకుని గూర్చి వాగ్దానము ఉన్నది.

**న్యాయము కానిది నీవు చేసినపుడు ఏమి భావించావు? దోషిననే భావము నీలో ఏర్పడినదా? దాని విషయమై సిగ్గుపడితివా? నిన్ను నీవు నిందించుకున్నావా? దానివలన కలిగే పర్యవసానములేమిటి? దేవునియందు నీ విశ్వాసము, సువార్తను గూర్చిన వాగ్దానము పతనమై పోకుండా నిన్నెట్లు కాపాడినది?**

గురువారం అక్టోబరు 1

## దేవునికి బదులుగా మాట్లాడువారు

**పాపము ఈ లోకములోనికి ప్రవేశించిన తరువాత మానవులతో దేవుడు ఏవిధముగా మాట్లాడేవాడో అనే విషయమును గూర్చి ఈ క్రింది వాక్యాలు ఏమి బయలుపర్చుచున్నవి? (హెబ్రీ 1:1,2; రోమా 1:19,20; సంఖ్యా 12:6; 2తిమోతి 3:16,17; యోహాను 14:7-9; యోహా 10:27-30 చదువుడి).**

పాపము ఉన్నప్పటికి పతనమైన మానవులతో సంభాషించుటకు దేవుడు అనేక మార్గములను కనుగొనెను. సృష్టి ద్వారా ఒక విధముగా దేవుడు తనను తాను బహిరంగపరచుకొనెను. దేవుని యొక్క ఆశ్చర్యకార్యములను ప్రకృతి చాలా శక్తివంతముగా బయలుపరచుచున్నది. అతి సూక్ష్మమైన ప్రాణిలో కనిపించే ఎన్నో క్లిష్టమైన విషయాలను చూచి, మన విశ్వములో కనిపించే అద్భుతాలను చూచి శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపోతున్నారు. అయినప్పటికి ఇదే ప్రకృతి పతనము వలన ఎదురైన పరిణామాలను అనగా ప్రతి జీవముగల ప్రాణి మరణించడము అనునది సంభవించడాన్నే చూపిస్తున్నది, ఇది ఒక శక్తివంతమైన ఉదాహరణ మాత్రమే.

మానవులతో దేవుడు మాట్లాడిన వేరొక విధానమేమంటే ఆయనకు బదులుగా మాట్లాడే వ్యక్తులను ఆయన ఎన్నిక చేసుకున్నాడు. ఉదాహరణకు దేవుడు నోవహుతోను అబ్రహాముతోను, మోషేతోను, దానియేలుతోను మాట్లాడి తన ప్రజల యెడల ఆయనకున్న తన చిత్తమును గూర్చి వారికి బయలుపరచెను. ఈ విషయములో అంతరంగికముగా చూస్తే దేవుడు ఇంకను తన బిడ్డలతోనే ఉన్నాడనియు వారిని ఆయన మరచిపోలేదని దేవుని యొక్క ప్రవచన వర్తమానములు గుర్తు చేస్తున్నాయి. కొందరు ప్రవక్తలు వ్రాసిన విషయాలు లేఖన భాగములుగా బైబిలు ద్వారా మన యొద్దకు వచ్చినను మరికొందరు ప్రవక్తలైతే బైబిలులోని ఏ గ్రంథమును గాని మరి దేనిని వ్రాయలేదు.

ఏది ఏమైనా అనేకమంది ప్రవక్తలు మాటలు, లేఖనముల ద్వారా తన ప్రజలకు దేవుడు అందించెను. (2తిమోతి 3:16,17) బైబిలు గ్రంథము అనగా దేవుడు తనను

తాను బహిరంగపర్చుకున్నాడని అర్థము. ఆయన మాటల ద్వారానే ఆయన ఎవరైయున్నారనే విషయాన్ని మనము నేర్చుకొనుచున్నాము.

మనము ఏ రీతిగా జీవించాలో అనే విషయమై ఆయన ఇచ్చుచున్న మార్గదర్శకత్వమును కనుగొనుచున్నాము.

అంతకుమించి బైబిలు ద్వారానే మనము ఎవరమైయున్నాము, మనము ఎచ్చట నుండి వచ్చితిమి మరియు ఎచ్చటికి వెళ్ళుచున్నామో అని మనలను గూర్చి మనము అర్థము చేసుకొనగలుగుచున్నాము. వీటన్నింటిలో మన జీవితాలలో దేవుని యొక్క లక్ష్యమేమిటో మనము కనుగొనగలము.

అయితే అతి ప్రాముఖ్యముగా బైబిలు మనకు బయలుపరచని విధముగా యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనతో చాలా కట్టుదిట్టమైన రీతిలో మాట్లాడెను. ఏదెను వనములో దేవుడు ఆదామవ్వలను వెతికినట్లు 'తప్పిపోయినవారిని వెదకి రక్షించుట కొరకు క్రీస్తు వచ్చెను' (లూకా 19:10) 'నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు" (యోహాను 14:9. ఆయన జీవితము మరణపునరుత్థానముల ద్వారా ఏదెనులో ఆదామవ్వలకు చేయబడిన వాగ్దానమును క్రీస్తు నెరవేర్చెను. ఆయన ఈ లోకములోనికి వచ్చి మన స్థానములో ఆయన మరణించుట ద్వారా ఆయనయందు మనకు నిత్యజీవము లభించును.

యేసు పరలోకానికి ఆరోహణమైన తరువాత పరిశుద్ధాత్మ నిరంతరము మనకు మార్గనిర్దేశకత్వము చేయుచున్నాడు. ఆత్మ మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. (యోహాను 16:13).

**తండ్రియైన దేవుడు ఎట్లుంటాడో అనే దాని గూర్చి యేసు ప్రేమ ఆత్మ త్యాగము బయలుపర్చగా నీవెంత ఆదరణ పొందగలుగుచున్నావు?**

## శుక్రవారం — అక్టోబరు 2

## అదనపు అధ్యయనము-ఎలెన్ జి వైట్

దేవుడు తన బిడ్డలతో సంభాషించడము అనునది కేవలం బైబిలు కాలములకు మాత్రమే పరిమితము కాలేదు. రాబోవు తరములలో మానవులు శాశ్వతత్వమునకు చెందిన వారిగా భావిస్తూ దేవుడు వారితో మాట్లాడుచున్నాడు. క్రీస్తు రెండవసారి తిరిగి వచ్చు పర్యంతము ఆయన మాటలు నవీన పద్ధతులలో స్పష్టపరచబడును.

ఎలెన్ జీ వైట్ హార్మోన్ (వైట్) ఆమె కవల సహోదరి ఎలిజబెత్తు నవంబరు 26 1827లో గోర్హామ్, మెయిన్‌నందు జన్మించిరి. రాబర్టు మరియు యూనిస్ హర్మోన్ దంపతులకు 8వ సంతానముగాను కడసారి బిడ్డలుగాను పెరిగారు. కొన్ని సంవత్సరాల తరువాత మెయిన్‌లోని పోర్టులాండ్ నగరమునకు కుటుంబమంతా వలసవెళ్ళిపోయారు. అక్కడ రాబర్టు హర్మోన్‌టోపీల వ్యాపారమును అభివృద్ధిపర్చుకోవాలని ఆశించారు. తన తొమ్మిదవ ఏట ఎలెన్‌కు కలిగిన గాయముతో శారీరక బలహీనతతో బాధపడుతూ

ఉండెడిది. ఆ సమయములో భావోద్వేగమునకు గురికావడము వలన సాంఘికపరముగా కూడా అంతంత మాత్రముగానే ఉంటున్నది. తన యింటికి సమీపముగా ఉన్న ఒక ఉద్యానవనములో కోపముగా ఉన్న తన తోటి తరగతి విద్యార్థిని ఎలెన్‌పై రాయి విసురుట వలన అది తన ముఖము మీద బలముగా తగిలెను. ఆ గాయము వలన అనేక వారములు అపస్మారకస్థితిలోనికి వెళ్ళిపోయెను. అట్లా జరిగిన ప్రమాదము వలన ఆమె విద్యాభ్యాసానికి అంతరాయము కలిగెను. అదే సమయములో జీవితాంతము ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంది. ముఖము మీద కలిగిన గాయములు, మచ్చలు ఎలెన్ యొక్క ఆత్మవిశ్వాసము దెబ్బతినగా ఆ ప్రభావము ఆమె యొక్క రూపము మీద ప్రభావము చూపుట వలన ఆమె సాంఘిక కార్యకలాపములు కూడా పరిమితమైపోయెను.

ఇటువంటి అనిశ్చిత వాతావరణములో చిక్కుకున్న యవనస్తురాలైన ఎలెన్ హర్‌మోన్ తన భవిష్యత్ ఆధ్యాత్మిక స్థితిని గూర్చి ఆలోచించుట ఆరంభమైంది. దేవుడంటే ఆమెకు భయము కలిగింది. పరలోకానికి ఆమె అనర్హురాలుగా భావించుట ఆరంభమైంది. హర్‌మోన్ కుటుంబము మిల్లరైట్ సిద్ధాంతములను అంగీకరించిన తరువాత అటువంటి భయానకమైన భావాలు మరింత ఎక్కువైనాయి. త్వరలో యేసు రెండవసారి రాబోవుచున్నాడనే మిల్లరైట్ వర్తమానము కూడా ఆమెను భయపెట్టినది. 1842లో మెథడిస్టు క్రైస్తవ సంఘములో ముంచుట బాప్తిస్మము తీసుకున్న తరువాత కూడా ఎలెన్ దేవుని ప్రేమకు ఆమె అర్హురాలు కాదనే భావముతోనే ఉన్నది. ఆమె "శాశ్వతముగా తప్పిపోతిని" అని తనను గూర్చి నమ్మినది. ఎలెన్ యొక్క జీవిత నమూనాలు పుట 29 మరియు పుటలు 20-31 చూడుడి.

ఇటువంటి బాధాకరమైన ఆలోచనల నడుమ దేవుని గూర్చి ఆమె మనస్సును మార్చివేసిన రెండు కలలు ఎలెన్‌కు కలిగినవి. అదే సమయములో మెథడిస్టు సంఘ బోధకుడైన లెవీస్టాక్ మేన్ దేవుని యొక్క ప్రేమ మరియు కృపను గూర్చి బోధించిన తరువాత అప్పుడు ఆమెకు అర్థమైంది. ఆమె వేదన చెందుచున్న సమయములో దేవుడామెతో మాట్లాడినట్లు భావించెను. "నా హృదయమును విశ్వాసము ఆవరించినది" అని ఆమె తరువాత వ్రాస్తూ "నేను వివరింపజాలనంత దేవుని ప్రేమను అనుభవించితిని. నా పాపములు క్షమింపబడినవని ఆయన ఆత్మ నాకు సాక్ష్యమిచ్చెను. దేవుని గూర్చి నా భావములు మారాయి. ఆయన దయగల తండ్రిగా చూడగలుగుచున్నాను. దేవుడంటే మనుష్యులను భయపెట్టే క్రూరపాలకుడు అనుకునే దాన్ని. నా హృదయము ఆయన యెడల లోతైన ప్రేమతో నిండియుంది" -ఎలెన్ జీ వైట్ జీవిత నమూనాలు, పుట 39. అదే సమయములో మృతుల యొక్క స్థితిని గూర్చి అర్థము చేసికొని నిత్యముండే నరకములేదని గ్రహించింది. ఆమెకు కలిగిన నూతన అవగాహన ఆయన ప్రేమ ఆమె వైఖరిలో మార్పు తెచ్చి లోతైన ప్రేమలోనికి నడిపింపబడినది. అప్పటి నుండి ఆమె జీవితాంతము వరకు ఆయన సేవలోనే జీవితము గడిపెను.

❖❖❖